## ఘనపూర్ గ్రామంలో జిపిఎల్ టోర్నమెంట్ ప్రారంభం



ఇందల్ వాయి, బతుకమ్మ :ఇందల్ వాయి మండలంలోని ఘనపూర్ గ్రామంలో ఆదివారం జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ సాయినాథ్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ నిర్వహణ కి ముఖ్య ఉద్దేశ్యం గ్రామం లోని యువకులందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. యువత సెల్ ఫోన్ కి దూరంగా ఉండి, ఆటలకు దగ్గర కావాలని తెలిపారు. ఈ ఆట ల వల్ల శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉంటారన్నారు. ఈ జిపిఎల్ టోర్నమెంట్ డా.దీపక్ రాథోడ్, ఆర్.కె.లక్ష్మీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. సర్పంచ్ రవి కిరణ్, కర్ణి గంగా ధర్, అభిలాష్, మురళి మేస్త్రి, కె.నరేష్, కుమార్ తదితరులు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆర్ఎస్ఐ సుమన్ అన్ని టీం ల ప్లేయర్ లకు క్యాప్ లు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న టీం లకు సాయినాథ్, గంగమోహన్, బి.కృష్ణ, దాస్ లు కెప్టెన్ లుగా వ్యవహరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.


## ఆచార ప్రాముఖ్యత తెలపడానికే పండుగలు

### సర్పంచ్ సమిత్రా శ్రీనివాస్



పిట్లం, బతుకమ్మ :ఆచారాల ప్రాముఖ్యతను తెలపడానికి గ్రామాలలో ఊరు పండగలు నిర్వహిస్తారని గ్రామ సర్పంచ్ సమిత్రా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలను నిర్వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో గల ప్రతి ఇంటి నుంచి బోనాలను తీసుకువచ్చి ఎల్లమ్మకు, గ్రామ దేవతలకు సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారని అలా చేయడం వల్ల గ్రామంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉంటారన్నారు. గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే పండుగ ఘనంగా కన్నుల పండుగగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు, యువకులు పాల్గొని పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## మార్కెట్ యార్డ్‌లో పీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : మార్కెట్ యార్డ్ లో ఆదివాంర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గుమాస్తా సంఘం సెక్రటరీ గట్ల శ్రీనివాస్, హమాలీ సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, శివ కుమార్, దడువాయి, కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ భవన్‌లో రక్త దాన శిబిరం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ వారి సహకారంతో నిర్వహించిన ఈ రక్త దాన శిబిరంలో పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, అర్బన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్ఫ్ 'గుల్ఫారం' బాధితుడి చికిత్సకు ప్రభుత్వ భరోసా


### గల్ఫ్ రిటనీ కుంగుబాటు సమస్యకు ప్రభుత్వం చేయూత

### ఎమ్మెల్యే లేఖతో రంగంలోకి ఎన్నారై సెల్

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : స్వగ్రామంలో కల్తీ కల్లు (గుల్ఫారం) సేవించే అలవాటు వలన దుబాయిలో మానసిక అస్థిరతకు గురైన నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన మొద్దు గంగాధర్ హైదరాబాద్ కు చేరిన తర్వాత మానసిక వైద్యం అందించడానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి చొరవతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగాధర్ ను స్వదేశానికి తెప్పించాలని, వచ్చిన తర్వాత డీ-అడిక్షన్ (వ్యసన విముక్తి) చికిత్స అందించాలని కోరుతూ అతని భార్య సుప్రియ ఈ నెల 12న హైదరాబాద్ బేగంపేట ప్రజాభవన్ లో 'సీఎం స్టేట్ లెవల్ ప్రవాసీ ప్రజావాణి' లో వినతిపత్రం సమర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఈ మేరకు జిఏడి ఎన్నారై సెల్ అధికారులకు లేఖ రాశారు. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 నిబంధనల ప్రకారం... మొద్దు గంగాధర్ ను హైదరాబాద్ లోని మానసిక ఆరోగ్య సంస్థలో చేర్చుకొని చికిత్స అందిస్తామని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ ఈ నెల 22న ఎన్ఓసీ జారీ చేశారు. రోగి ఆసుపత్రిలో చేరిన సమయంలో కుటుంబ సభ్యులు లేదా బంధువులు అతనితో ఉండి బాధ్యత వహించేందుకు సిద్ధంగా ఉంటే, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 లోని సెక్షన్ 86 ప్రకారం ఫ్యామిలీ వార్డులో చేర్చవచ్చు.



కుటుంబ సభ్యులు క్లోజ్ వార్డులో చేర్పించాలని కోరిన పక్షంలో, అందుకు అవసరమైన మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వులో స్పష్టం



GOVT. OF TELANGANA

GOVT. HOSPITAL FOR MENTAL CARE/INSTITUTE OF MENTAL HEALTH, HYDERABAD.

Rc.No. A&D/IMH/2026/ 129 Date: 22.05.2026.

Sub: Repatriation of de-addiction patient Sri Moddu Gangadhar S/o. Moddu Sailu admission at Institute of Mental Health, Erragadda, Hyderabad – Reg.

Ref: Memo No. GAD-NRID/2/61/2026-2, dated 13-05-2026 of General Administration Department, Govt. of Telangana.

@@@

With reference to the subject cited above, it is submitted that the Institute of Mental Health, Erragadda, Hyderabad is **NO OBJECTION CERTIFICATE (NOC)** to admit Sri Moddu Gangadhar S/o. Moddu Sailu on arrival, subject to the following conditions under the provisions of the Mental Healthcare Act, 2017:

1. If the family members/relatives are willing to stay with and take responsibility for the patient during admission, the patient may be admitted in the Family Ward under Section 86 of the Mental Healthcare Act, 2017.
2. Incase of a closed ward admission is requested by family members, he should obtain medical fitness certificate to admit in closed ward prior to admission.

This is submitted for necessary action and further communication to the concerned authorities.

Superintendent
Institute of Mental Health,
Erragadda, Hyderabad.

Govt. Hospital for Mental Care
Erragadda, Hyderabad

Addl. Secretary (Protocol) 25 MAY 2026 Genl. Admn. Dept. T.S. Sectt. Hyd.

To:
General Administration (NRI) Department, Secretariat, Govt. of Telangana.

చేశారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రత్యేక చొరవ చూపడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమంగా మట్టి తరలింపుపై ప్రతిపక్ష నేతల ఆగ్రహం

### మట్టి తరలింపును ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం

బాన్సువాడ, బతుకమ్మ : ఎలాంటి అనుమతులు లేకుండా, అధికార పార్టీ నేతల అండదండలతోనే ఎల్లయ్య చెరువులో అక్రమంగా మట్టి తరలింపు జరుగుతోందని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆదివారం ఎల్లయ్య చెరువుపై ప్రతి పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాన్సువాడ మున్సిపాలిటీ కు చెందిన ఏడుగురు ప్రతిపక్ష కౌన్సిలర్లు అధ్యక్షత వహించారు. ఎల్లయ్య చెరువు సుందరీకరణ పేరుతో చెరువులోని మట్టిని రైతులకు కాకుండా ఇటుక బట్టీలకు, ప్రైవేట్ వెంచర్ లకు, చెరువు పక్కన ఉన్న ప్లాట్ లకు వందల కొద్దీ టిప్పర్లలో అమ్ముకుంటున్నారని నాయకులు ఆరోపించారు. ఇదేనా మీ అభివృద్ధి అని అధికార పార్టీ నేతలను ప్రశ్నించారు.

**అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం**

ఈ అంశంపై బాన్సువాడ ఆర్డీవోకు, ఇరిగేషన్ అధికారులకు వినతీపత్రం ఇచ్చినా పట్టించుకోలేదని ప్రతిపక్ష కౌన్సిలర్లు తెలిపారు. నిన్న కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినప్పటికీ అధికార పార్టీ నాయకుల టిప్పర్లు యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, మైనింగ్, నీటి పారుదల శాఖ అధికారులు దీనిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.



కలెక్టర్, ఆర్డీవో వెంటనే మట్టి తరలింపును ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. నిజంగా అభివృద్ధి కావాలంటే రైతుల పొలాల్లో మట్టి పంపండి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, నార్ల రత్నకుమార్, బాడీ శ్రీను, అతిఫ్ అజీమ్, టిఆర్ఎస్ నేత మామిళ్ల రాజు, బీజేపీ నాయకులు శంకర్ గౌడ్, తుప్తి ప్రసాద్, అనిల్, టీడీపీ నాయకులు శంషుద్దీన్, ఏడుగురు ప్రతిపక్ష కౌన్సిలర్లు ఖలీల్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు రోజుకు పెరిగిపోతున్న వీధి కుక్కల బెడద




జుక్కల్, బతుకమ్మ :వీధి కుక్కల బాధలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వీధి కుక్కల నివారణ చర్యల కోసం సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలు కుక్కలను చంపకుండా వాటిని ప్రతి జిల్లా కేంద్రంలో కుక్కల జంతుశాలని ఏర్పాటు చేసి వాటిలోకి తరలించాలని తీర్పు వెలువరించగా సుప్రీంకోర్టు ఆదేశాలు అమలయ్యేది ఎప్పుడు అనే చర్చలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. వీధి కుక్కలతో ఏ గ్రామంలో చూసిన ఏ వాడలో చూసిన ప్రజలకు ఇబ్బందికరంగా మారింది పిచ్చి కుక్కలు అప్పుడప్పుడు దాడులు చేస్తూ ప్రజలకు పశువులకు తీవ్ర గాయాల పాలు చేస్తున్నాయి. కుక్కలతో ప్రజలకు హాని కలిగిస్తున్న వాటిని దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరిస్తూ ప్రతి జిల్లా కేంద్రంలో కుక్కల జంతు శాల ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడం కుక్కల దాడుల నుండి ప్రజలకు కాపాడేందుకు గ్రామాల నుండి కుక్కలను తరలించే చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఎప్పుడు అమలైతాయో కానీ గ్రామాల్లో కుక్కల మందలతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. కుక్కల దాడులకు ప్రజలు గురికాకముందే ముందు జాగ్రత్తగా గ్రామాల్లోని కుక్కలను తరలించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డెడ్ బాడీ తరలింపు లో పెదలకు కష్టాలు

### భద్రాచలం ఆస్పత్రిలో అంబులెన్స్ లేక

### శవ తరలింపునకు నరక యాతన





వెబ్ డెస్క్, బతుకమ్మ :ఇది ప్రభుత్వ ఆసుపత్రులలో దారుణమైన ఘటనలు...కనీసం చనిపోయిన వారిని తరలించడానికి విల్ చైర్లు, అంబులెన్స్ లు అందుబాటులో లేని పరిస్థితి... ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెగ స్టేట్మెంట్ లు ఇస్తున్న ప్రభుత్వం కానీ క్షేత్ర స్థాయిలో ఉన్న దారుణమైన పరిస్థితుల గురించి తెలుసుకోవటం లేదు... ఒక పేషెంట్ చనిపోతే వారి బంధువులే మృతదేహం ను ఒంటి మీద వేసుకొని తలించే పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు ఏలా అందుతున్నాయో తెలుస్తుంది..భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యంత హృదయ విదారకమైన సంఘటన భద్రాచలం పట్టణానికి చెందిన వ్యక్తి కండె వెంకన్న (42) వడదెబ్బతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మృతదేహాన్ని తరలించడానికి ఉచితంగా ఇవ్వవలసిన అంబులెన్స్ సైతం లేకపోవడం, లేదా ఇవ్వకపోవడంతో కుటుంబ సభ్యులు భుజాలపై మృతదేహాన్ని తరలించడం అందరిని కలచివేసింది....